కథానిక

తల్లిమనసు

గణపతి

జ్ఞాపకాలు దీపావళి అమావాస్య. గ్రామంలంతా చాలా ఉత్సాహంతో పండుగ చేసుకుంటున్నారు. పిల్లలంతా యెప్పుడు ప్రొద్దుగ్రుంకుతుందా అని పదే పదే ప్రొద్దువైపు చూస్తూ, ఎంతసేపటికీ సూర్యుడు అస్తమించ వందుకు తినులో తాము గొణుక్కుంటూ ఉన్నారు. చీకటిపడింది. మా ఇంటికి ఎదురుగావున్న రామారావుగారిఇల్లు చక్కగా ప్రమిదలతో అలంకరించబడింది. అనేక రకములైన టాసాసంచా కాల్చేస్తున్నారు పిల్లలు [illegible] ఆయింది.

కుటుంబం మధ్యతరగతికి సంబంధించి వప్పటికీ పిల్లల ఆనందంకోసం కుటుంబగౌరవాన్ని ఒకవిధమైనస్థాయిలో ఉంచడంకోసం రామారావుగారు తాను ప్రయిపేటు చేసే సంపాదించే డబ్బు చాలకపోయినా అప్పుఅయినా తెచ్చి ఖర్చు పెడుతూ ఉండేవాడు. ఆవాడువారిఇంట్లో అంతాఉత్సాహంగా పిల్లలూ, పెద్దలూ ఉండటానికి కారణం, గోపాల్ పండుగకు ఇంటికి వస్తుండటమే అని చెప్పవచ్చు.

రామారావుగారికి అట్టే పెద్ద ఆస్తి లేదు. రెండెకరాల పొలము, ఉండటానికి ఒక ఇల్లుమాత్రము ఉన్నవి. ఆయన మా ఊరిలో ప్రయిపేటు చేసి నెలకు ఘనూరు డెబ్బై రూపాయలు సంపాయిస్తూ వుండేవాడు. ఆ డబ్బుతో, పొలంలోపండే పంటతోకుటుంబాన్ని పడుపుకుంటూ వస్తున్నాడు. ఇప్పుడు ఆయనవయస్సు బాగా ముదిరిపోయింది. పూర్వంవలె కష్టపడలేకపోతున్నాడు. ఆయనకు చుట్టాలరాపిడి మహాఎక్కువగా ఉండేది. బాగా మాటలు చెప్పి ఇంట్లో తిష్ట వేసి, తినిపోతూ ఉండేవారు. ఎచ్చటనుండి తెచ్చేవాడో అందరినీ మర్యాదగా చూస్తూ వుండేవాడు.

ప్రస్తుతం గోపాల్ మదరాసులో ఇంటరు చదువుతున్నాడు. పండుగమర్నాటికి గోపాల్ కాలేజీకి వెళ్ళిపోయాడు. చిన్నతనంనుండీ ఒక్క క్లాసుకూడా తప్పకుండా కష్టపడి చదివాడు. ఇంటివద్దనుండి ఒకే పర్యాయము నెలకు ఇరవైరూ డబ్బు వస్తూవుండేది, అందువలన కుటుంబంలోని ఆర్థికజ్ఞపహారాలు ఆతనికి అర్థమయ్యేవి కావు. మదరాసులో కాలం పోయిగా కొట్టిపోతూ వుంది.

కడియారం 10 గంటలు కొట్టింది. ప్రపంచం అంతా నిశ్శబ్దంగా ఉన్నది. కిటికీలోనుండి చొచ్చుకొని దోమ తెరలో నుండి చల్లటిగాలి వీస్తున్నది. గోపాల్ కిందు చంద్రుడ్ని చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు. బయటనుండి "టెలిగ్రాం, సార్—" అని వినిపించింది. అందరూ ఐయటకు వచ్చారు. గోపాల్ ఆశ్చర్యంతోనే మహాసంతోషంతో బయలుదేరాడు. అతని సంతోషానికి అర్థంలేకపోయింది. పండుగకు ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు ఒక స్నేహితుడు స్టేషనులో కనిపించాడు. గోపాల్, అయ్యకి చిన్న నాటినుండి ఒక్కకొడుకులా పెంచుతూ వచ్చారు. మద్రాసు వెళ్లినతర్వాతి లెటరుకూడా వ్రాయడంలేదని బాలా విస్తారంగా చూట్లాడాడు. అతనికి కోపంబత్తుడు వెళ్లవలసినపని ఉన్నదనీ, మద్రాసులో దిగుతానే, మందుగా టెలిగ్రాం పంపుతానని చెప్పాడు. గోపాల్ తన క్లాసుమేటు దగ్గరమంతే టెలిగ్రాం వచ్చిందేమోనని సంతోషంతో బయలు దేరాడు. కాళ్లుఅడుగులు వేగాడో లేదో, టెలిగ్రాం కవరు చేతికిచ్చి సంతకం చేయించుకుని వెళ్లిపోయాడా వ్యక్తి. కవరు చించాడు. చదివాడు. కకావికలు తానే నమ్మలేక పోతున్నట్లు, ఎలాతెలా పోతున్నాడు. అందులో "ఫాదర్ సీరియస్, స్టార్ట్ ఇమీడియట్లీ" అని ఉన్నది. నవ్వుతూ కవరు చించిన గోపాల్ హృదయం దహించుకు పోతున్నది రెండు కండ్లవెంబడి నీళ్ళు కాల్వలుకట్టినట్లుగా ప్రవహిస్తున్నది. తల్లీ, తండ్రీఅంటే అతనికి ఎంతో ప్రాణం. వారిని భగవంతుని నీకు ఇంటివిషయం ఏమీ అవసరం లేదు. డబ్బువిషయంకూడా ఏ మీ భయంలేదు. నాకోర్కె ఒక్కటే! నిన్ను పెద్దచదువు చదివించి, ఉత్తమస్థాయిలో నిన్ను చూసుకోవాలనిఉంది. అంతే."

మాతృహృదయం ఎంత విశాలమైనది. తన బిడ్డల క్షేమంకోసం తాను ఎంత బాధ అయినా తృణప్రాయంగా సహిస్తుంది. బిడ్డలసౌఖ్యమే తన సౌఖ్యమని, వాళ్ళ ఆనందమే తన ఆనందమని నమ్మే అనూకజీవి తల్లి. అమెకు అందరూ సమానమే.

గోపాల్ ఇప్పుడు పెద్ద dilama లో పడ్డాడు. కాలేజీకి వెళ్ళాటమా, ఇంటివద్ద ఉండి కుటుంబాన్ని చూచుకోవడమా? ఆలోచించాడు. ఇంటివద్ద ఉండి ఏమి చెయగలుగుతాడు. కనీసం 'ఇంటరు' కూడా పూర్తికాలేదు. S. S. L. C. అర్హతలో అతనికి ఏఉద్యోగం దొరుకుతుంది? డిగ్రీలు ప్యాసయిన మహామహులే గొర్రెగిల్లుకుంటూ ఖాళీగా తిరుగుతూవుంటే తనకు ఉద్యోగం వస్తుందని ఎలా అనుకోగలడు. చదువుకొని ఉంటే, ఉద్యోగం సంపాదించడం కొంతవరకు సాధ్యమవుతుంది. కాబట్టి కనీసం 'బి. ఏ.' చదవాలని అతను మనస్సులో అనుకున్నాడు. ఒక ప్రక్క దుఃఖంతో కుమిలిపోతున్న తల్లిని చూస్తే ఆమెవద్దనే ఉండిపోదామనిపుంది. పాపం ఏ నిశ్చయానికీ రాలేకపోతున్నాడు.

"గోపాల్ — వచ్చే సోమవారం కాలేజికి బయలుదేరివెళ్లు. ఇప్పటికే చాలా రోజులయింది నీవు వచ్చి" అని అన్నది ఆమె.

ఎంతో బాధతో వోప్పుకున్నాడు. "పరేమ్మా-అలాగే వెళుతాను."

"జాగ్రత్తగా వెళ్ళిరా నాయనా, అప్పుడప్పుడు జాబు వ్రాస్తుండు" అని చెప్పి వందరూపాయల్లు గోపాల్ చేతిలో పెట్టింది. ఆమెహృదయం ఎంతో బాధపడుతున్నది. కానీ బయటకు రాకుండా బిడ్డ బాధపడతాడని కంట తడి పెట్టక ధైర్యముచెప్పి గోపాల్‌ను పంపివేసింది.

పూర్వం పంటగింజలన్నా వస్తూంటే, ఇప్పుడు అప్పులవాళ్లు అభూమిని అప్పుకింద తీసుకున్నారు. దుల్లు మాత్రం మిగిలిఉంది. రెక్కలమీద కాలంగడపాలి. గోపాల్‌కు ఆరేళ్ళ వయస్సుగల తమ్ముడు, పదేళ్లవయస్సుగల చెల్లెలూ ఉన్నారు.

"అమ్మా! ఆకలి వేస్తుందమ్మా రాత్రి కూడా అన్నంలేదు. త్వరగా అన్నం పెట్టమ్మా" అని చంటిపిల్ల పొట్ట పట్టుకుని అడిగింది.

"అన్నం పొయ్యిమీద ఉన్నది. త్వరగా వడ్డిస్తాను తల్లీ! కాస్త కడుక్కునిరా" అని అన్నది.

తయారైన అన్నం అంతా పిల్లలకు పెట్టి పొత్తిళ్లన్నీ, చక్కగా కుళ్ళిం చేసి కడుపును మంచినీటితో నింపుకుని పిల్లలతో "జాగ్రత్తగా ఉండండి, ఇప్పుడేవస్తాను" అని చెప్పి వెళ్లింది.

మిట్టమధ్యాహ్నం పండ్రెండు గంటలు అయింది. కాళ్ళు జివ్వజివ్వకుస్తున్నవి. తూలుకుంటూ అమ్మ వస్తూండటం చూశారు పిల్లలు. అమ్మా! అమ్మా అని ఆత్రంగా పరుగు పరుగెత్తిందంటిపిల్ల. పాపం ఎండలో కాళ్లు కాలిపోతున్నవి. కదలలేక మస్యలో పడి ఆగిపోయి నిలుస్తూ అమ్మవైపు చూడటం మొదలెట్టింది. తల్లి ఆదృశ్యాన్ని చూసి సహింపలేకపోయింది. ఒక్కఅంగలో తన బిడ్డవద్దకు చేరుకుని చంకలోనికి తీసుకుని "యేంరుకమ్మా ఇలా వస్తున్నావు. కాళ్లు కాలినవా? అని బుజ్జగించింది. త్వరత్వరగా ఇల్లు చేరింది.

బిడ్డలమీద ప్రేమ, ఎల్లియొక్క స్వభావం, స్వవిషయాన్ని మరచిపోయేటట్లు చేస్తుంది ఇల్లోకి కాలనిన పరకలు ఒక మూట చేతిలో ఉంది. పయిటకొంగుకు బిస్కట్లుపొట్లాంకట్టబడిఉన్నది పిల్లలు యెప్పుడు పని కట్టారో, లేక ప్రతిరోజూ అది అలవాటో ఆకలితోవున్న బిడ్డలు ఆబిస్కట్లు మొత్తం తినేశారు.

ఆమెకు రెండురోజులనుండి అన్నం కూడా లేదు. ఉదయమే ఊరిలోకి ఎల్లి నాలుగుడబ్బులు సంపాదించి, ఆకలితో అలమటిస్తున్న బిడ్డలకు కడుపునిండా అన్నం పెడదామనుకొంది. కాని బిడ్డలు తెల్లవారగానే అన్నం కోరకుండా ఏడ్వటంవలన కొద్దిగా బియ్యం ప్రక్క ఇంట్లో అప్పుతీసుకుని వండి వార్లకు పెట్టి వెళ్లిపోయింది ఈ బాధ ఇలా ఉండగా, ఆమె మనస్సులో ఇంకొక బాధఉన్నది గోపాలుకు 1 వ తారీఖు రాగానే డబ్బుపంపాలి. చేతిలోడబ్బు ఏమీలేదు. కేవలం, తన బలవంతం మీదనే గోపాల్ కాలేజీకి వెళ్ళాడని ఆమెకు తెలుసు. అందువలన ఆమె అనేక ప్రయత్నాలు చేసింది. తన అన్నదమ్ములు ధనవంతులే-ఏం లాభం! అరడజను ఉత్తరాలు వ్రాసినా, చూచి వెళ్లటానికి కాలేదుగదా, కనీసం తిరుగు జాబుకూడా వ్రాయలేదు. ఎక్కడనైనా ఏ విధమైన ధనసహాయము చేయవలసి వస్తుందో అని అందరూ తమవిషయం, కావట్లుగా మానసంబహించారు. సుఖంగా ఉంటే, అందరూవచ్చి భిట్రాజు పొగడ్తలుపొగడి తినిపోతూంటేవారు. కుటుంబకష్టాల్లో ఉండినాకే దూరంగా ఉండటమే ఎందుకైనా మంచిదని అచాయలకు రావడమే మానివేశారు మహాళయులు కూడా లేకపోలేదు.

ఆమెకు ఆత్మబలం మహాఎక్కువగుండె నిబ్బరం చేసుకుంది. అన్నికష్టాలకు ధగవంతుణ్ణే ఆధారంగా తీసుకుంది. శరీరాన్ని సుఖపెట్ట దలచుకోలేదు. ఆమె ఆశయం తన కూతురుకి పెద్దవదువు చదివించటం. ఎన్నికష్టాలు పడైనా సరే ఆ ఆశయాన్ని సాధించుటకు నిశ్చయించుకొంది. కలియుగకష్టపడి పనులుచేసి డబ్బు సంపాదించటం ప్రారంభించింది. కుటుంబాన్ని కడుపుకుతూఉంది. గోపాల్‌కు డబ్బు పంపుతుంది. ఆరోగ్యాన్ని విచారించే కొద్దీ పెట్టడంలేదు.

గోపాల్ బి. ఎ. ఫైనల్ క్లాసు చదువుతున్నాడు. చాలా హుషారుగా తనతల్లిని గడుపుతూ కాలం వెళ్ళబుచ్చుతున్నాడు. తనకొరకు తనతల్లి కష్టపడి, చెమటోడ్చి సంపాదిస్తున్నదని తెలుసు. ఆ విషయం జ్ఞప్తికి వచ్చినప్పుడు మనస్సులో చాలాబాధ అనుభవించేవాడు. పాపాత్ము దైవం తిల్లేనని, కష్టాల్లో సుఖాల్లో వెనుదీయకుండా కంటికి రెప్పలవలె, అండగా ఉండి కాపాడునది, పోషించుటది తల్లేనని, ఆటువంటి మాతృదేవిని ఎన్ని జన్మాలకైనా మరచిపోగూడదనీ, తనవిద్యార్థిదశ పూర్తికాగానే ఆమెను సుఖపెట్టాలని కుటుంబాన్ని చక్కగా చూచుకుంటూ తల్లికి సేవచేస్తు తిరిగ్దామనీ, ఇంకా ఏవో, ఏవో కలలుకనేవాడు.

కాలం ఒకరీతిగా నడుచుదు. ఒడుదుడుకులు వస్తూఉంటాయి. బాటన్నిటినీ జాగ్రత్తగా బుద్ధిబలంతన సరిదిద్దుకోలేనివాడు, ఆగతుకులలోపడి తన పరిణామ అదర్శాన్ని ఆశయాన్నీ మరచిపోతాడు. కాహ్యవాతావరణం వ్యక్తియొక్క నడతను పూర్తిగా మార్చివేస్తుంది. బుద్ధిని చక్కగా పద్వినియోగం చేసికొనగల మేధావులు మాత్రమే ఆ మహామారి బారినుండి తమ్మితాము రక్షించుకొనగలుగుతారు. సామాన్యులందరూ అట్టి వాతావరణానికి దాసోహం చేయవలసినదే ఎంతఉన్నతి ఆశయాలు ఉన్నప్పటికీ, తన మనస్సును హృదయములో ఉంచుకొనలేనివాడు, తెలివిని కూడా స్వదినియోగము చేసికొనలేక చివరకు పతనమవుతాడు. తనపై ఆధారపడిన వారినికూడా పతనం చేస్తాడు.

గోపాలుయొక్క వైఖరి కి పుడు పూర్తిగామారిపోయింది. పాపం అతను చెడ్డస్నేహితులవలలో పడిపోయాడు. అతని ప్రవర్తనలో మార్పువచ్చింది.

గోపాల్! ఈరోజు ఆటలో మజా పుట్టించాలి రా!

ఆ! ఉండరా! నీకోడవ నీకు తప్పితే ఎదుటవాడి గొడవ ఆలోచించవు

గోపాల్ ఎప్పుడూ అంతే! సర్వకాల సర్వావస్థలయందూ ఇల్లూ ఇల్లూ అని కలవరిస్తూ ఉంటాడు. పిడిపెల్లాం బిడ్డలూ పిడికోసం చస్తున్నట్లు...

కాదురా బ్రదర్! మనిఅర్థరు ఇంకా రాలేదేమో, అని ఆలోచిస్తున్నానురా!

ఆ...ఈ రోజు కూడా రాలేదా! అయితే ఈరోజు కూడా ఆట మన్నా అన్నమాట.

రెప్పు తిప్పకుండా ఇంటికి అర్థంటు లెటరు వ్రాస్తాను. ఎలాగైనా రెండు రోజులలో డబ్బు వచ్చేటట్లు ప్లాను వేద్దాంలేరా...

ఆహా ఎంతలో ఎంత మార్పు ఎంత చంచలమైన మనస్సు. చెడుస్నేహితుల వలలో పడిపోయి గోపాల్ ఇంత తేలికగా బాధితమవుతాడని కలలో కూడా అనుకోలేదు. ఎంతో చదివితే, ఏమి లాభం? తన మనోబలాన్ని కోల్పోయి మలిన భూయిష్టమైన పరాయి భావాలకు దాసోహం చెప్పారు. తల్లి అష్టకష్టాలుపడి రక్తంఒడ్చి డబ్బు పంపిస్తుంటే ఈ విధంగా అనివేకవలె జాదరిగా తయారైనాడు. ఈ విషయం ఆమెచెవిలో పడితే ఆమె ఎంత హృదయవేదన పొందుతుంది. తల్లి విషయమే మరచిపోయాడు. ప్రతివారం, తల్లి క్షేమంకొరకు ఉత్తరాలు వ్రాస్తూఉండే గోపాల్, మణిమూర్దరు మీద సంతకం పెట్టడంతప్ప, ఒక్క ఉత్తరంకూడా తల్లికి వ్రాయటంలేదు. పర్యవసానం మరచిపోయాడు. అతనికి బిడ్డలమీద ప్రేమ, తల్లియొక్క త్యాగం, స్వవిషయాన్నే మరచిపోయేటట్లు చేస్తుంది ఇల్లోకి కాలనిన పరకలు ఒక మూట చేతిలో ఉంది. పయిటకొంగుకు బిస్కట్లుపొట్లాంకట్టబడిఉన్నది పిల్లలు యెప్పుడు పని కట్టారో, లేక ప్రతిరోజూ అది అలవాటో ఆకలితోవున్న బిడ్డలు ఆబిస్కట్లు మొత్తం తినేశారు.

ఆమెకు రెండురోజులనుండి అన్నం కూడా లేదు. ఉదయమే ఊరిలోకి ఎల్లి నాలుగుడబ్బులు సంపాదించి, ఆకలితో అలమటిస్తున్న బిడ్డలకు కడుపునిండా అన్నం పెడదామనుకొంది. కాని బిడ్డలు తెల్లవారగానే అన్నం కోరకుండా ఏడ్వటంవలన కొద్దిగా బియ్యం ప్రక్క ఇంట్లో అప్పుతీసుకుని వండి వార్లకు పెట్టి వెళ్లిపోయింది ఈ బాధ ఇలా ఉండగా, ఆమె మనస్సులో ఇంకొక బాధఉన్నది గోపాలుకు 1 వ తారీఖు రాగానే డబ్బుపంపాలి. చేతిలోడబ్బు ఏమీలేదు. కేవలం, తన బలవంతం మీదనే గోపాల్ కాలేజీకి వెళ్ళాడని ఆమెకు తెలుసు. అందువలన ఆమె అనేక ప్రయత్నాలు చేసింది. తన అన్నదమ్ములు ధనవంతులే-ఏం లాభం! అరడజను ఉత్తరాలు వ్రాసినా, చూచి వెళ్లటానికి కాలేదుగదా, కనీసం తిరుగు జాబుకూడా వ్రాయలేదు. ఎక్కడనైనా ఏ విధమైన ధనసహాయము చేయవలసి వస్తుందో అని అందరూ తమవిషయం, కావట్లుగా మానసంబహించారు. సుఖంగా ఉంటే, అందరూవచ్చి భిట్రాజు పొగడ్తలుపొగడి తినిపోతూంటేవారు. కుటుంబకష్టాల్లో ఉండినాకే దూరంగా ఉండటమే ఎందుకైనా మంచిదని అచాయలకు రావడమే మానివేశారు మహాళయులు కూడా లేకపోలేదు.

ఆమెకు ఆత్మబలం మహాఎక్కువగుండె నిబ్బరం చేసుకుంది. అన్నికష్టాలకు ధగవంతుణ్ణే ఆధారంగా తీసుకుంది. శరీరాన్ని సుఖపెట్ట దలచుకోలేదు. ఆమె ఆశయం తన కూతురుకి పెద్దవదువు చదివించటం. ఎన్నికష్టాలు పడైనా సరే ఆ ఆశయాన్ని సాధించుటకు నిశ్చయించుకొంది. కలియుగకష్టపడి పనులుచేసి డబ్బు సంపాదించటం ప్రారంభించింది. కుటుంబాన్ని కడుపుకుతూఉంది. గోపాల్‌కు డబ్బు పంపుతుంది. ఆరోగ్యాన్ని విచారించే కొద్దీ పెట్టడంలేదు.

గోపాల్ బి. ఎ. ఫైనల్ క్లాసు చదువుతున్నాడు. చాలా హుషారుగా తనతల్లిని గడుపుతూ కాలం వెళ్ళబుచ్చుతున్నాడు. తనకొరకు తనతల్లి కష్టపడి, చెమటోడ్చి సంపాదిస్తున్నదని తెలుసు. ఆ విషయం జ్ఞప్తికి వచ్చినప్పుడు మనస్సులో చాలాబాధ అనుభవించేవాడు. పాపాత్ము దైవం తిల్లేనని, కష్టాల్లో సుఖాల్లో వెనుదీయకుండా కంటికి రెప్పలవలె, అండగా ఉండి కాపాడునది, పోషించుటది తల్లేనని, ఆటువంటి మాతృదేవిని ఎన్ని జన్మాలకైనా మరచిపోగూడదనీ, తనవిద్యార్థిదశ పూర్తికాగానే ఆమెను సుఖపెట్టాలని కుటుంబాన్ని చక్కగా చూచుకుంటూ తల్లికి సేవచేస్తు తిరిగ్దామనీ, ఇంకా ఏవో, ఏవో కలలుకనేవాడు.

కాలం ఒకరీతిగా నడుచుదు. ఒడుదుడుకులు వస్తూఉంటాయి. బాటన్నిటినీ జాగ్రత్తగా బుద్ధిబలంతన సరిదిద్దుకోలేనివాడు, ఆగతుకులలోపడి తన పరిణామ అదర్శాన్ని ఆశయాన్నీ మరచిపోతాడు. కాహ్యవాతావరణం వ్యక్తియొక్క నడతను పూర్తిగా మార్చివేస్తుంది. బుద్ధిని చక్కగా పద్వినియోగం చేసికొనగల మేధావులు మాత్రమే ఆ మహామారి బారినుండి తమ్మితాము రక్షించుకొనగలుగుతారు. సామాన్యులందరూ అట్టి వాతావరణానికి దాసోహం చేయవలసినదే ఎంతఉన్నతి ఆశయాలు ఉన్నప్పటికీ, తన మనస్సును హృదయములో ఉంచుకొనలేనివాడు, తెలివిని కూడా స్వదినియోగము చేసికొనలేక చివరకు పతనమవుతాడు. తనపై ఆధారపడిన వారినికూడా పతనం చేస్తాడు.

గోపాలుయొక్క వైఖరి కి పుడు పూర్తిగామారిపోయింది. పాపం అతను చెడ్డస్నేహితులవలలో పడిపోయాడు. అతని ప్రవర్తనలో మార్పువచ్చింది.

గోపాల్! ఈరోజు ఆటలో మజా పుట్టించాలి రా!

ఆ! ఉండరా! నీకోడవ నీకు తప్పితే ఎదుటవాడి గొడవ ఆలోచించవు

గోపాల్ ఎప్పుడూ అంతే! సర్వకాల సర్వావస్థలయందూ ఇల్లూ ఇల్లూ అని కలవరిస్తూ ఉంటాడు. పిడిపెల్లాం బిడ్డలూ పిడికోసం చస్తున్నట్లు...

కాదురా బ్రదర్! మనిఅర్థరు ఇంకా రాలేదేమో, అని ఆలోచిస్తున్నానురా!

ఆ...ఈ రోజు కూడా రాలేదా! అయితే ఈరోజు కూడా ఆట మన్నా అన్నమాట.

రెప్పు తిప్పకుండా ఇంటికి అర్థంటు లెటరు వ్రాస్తాను. ఎలాగైనా రెండు రోజులలో డబ్బు వచ్చేటట్లు ప్లాను వేద్దాంలేరా...

ఆహా ఎంతలో ఎంత మార్పు ఎంత చంచలమైన మనస్సు. చెడుస్నేహితుల వలలో పడిపోయి గోపాల్ ఇంత తేలికగా బాధితమవుతాడని కలలో కూడా అనుకోలేదు. ఎంతో చదివితే, ఏమి లాభం? తన మనోబలాన్ని కోల్పోయి మలిన భూయిష్టమైన పరాయి భావాలకు దాసోహం చెప్పారు. తల్లి అష్టకష్టాలుపడి రక్తంఒడ్చి డబ్బు పంపిస్తుంటే ఈ విధంగా అనివేకవలె జాదరిగా తయారైనాడు. ఈ విషయం ఆమెచెవిలో పడితే ఆమె ఎంత హృదయవేదన పొందుతుంది. తల్లి విషయమే మరచిపోయాడు. ప్రతివారం, తల్లి క్షేమంకొరకు ఉత్తరాలు వ్రాస్తూఉండే గోపాల్, మణిమూర్దరు మీద సంతకం పెట్టడంతప్ప, ఒక్క ఉత్తరంకూడా తల్లికి వ్రాయటంలేదు. పర్యవసానం మరచిపోయాడు. అతనికి ఆజాదీదులు తిప్ప ప్రపంచమే లేదనుకుంటున్నాడు.

మూలుగుతూఉన్న అస్థిపంజరపిక్కనుబాలు చేసుకుని చూస్తున్న బడ్డలు ఒక్కపర్యాయం పంతో పన్ని ప్రకటిస్తూ గుమ్మందగ్గరకు పరుగెత్తారు

"అమ్మా - అమ్మా గోపాల్ అన్నయ్యదగ్గరనుండి ఉత్తరం వచ్చిందమ్మా"—అని చిన్నకొడుకు అన్నాడు.

ఆమె ఆ ఉత్తరాన్ని తీసుకుని చదివి హృదయానికి హత్తుకుంది. కుటుంబపరిస్థితులు తెలిసిఉన్న వాడవటంవలన ఎప్పుడూకూడా డబ్బు కోసం ఉత్తరం వ్రాయలేదు. ఈ పర్యాయం డబ్బుకోసం ఎంత బాధపడుతున్నాడో అని ఒక్కసారి కంట తడి పెట్టింది.

మందంమీదనుండి లేవడానికి కూడా శక్తిలేదే! బిడ్డకు డబ్బు ఎలా పంపను? ఎంతో జాగ్రత్తగా కూడా పెట్టిన ఇరువైరూపాయలు కూడా ఈ వారం రోజులనుండి మందుకు ఇంట్లో తిండికీ, అయిపోయినవి. అని ఇంకా ఏదో రీతిలో తాను గొణుక్కుంటూ విచారిస్తూఉన్నది, పాపం.

ఇప్పటివరకూ తన బిడ్డలపై ఉన్న ప్రేమకొద్దీ తన శరీరాన్నికూడా మరచిపోయి ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంది. రాత్రి, పగలు అని అనక పడరానికష్టాలు పడి డబ్బు సంపాదించి ప్రాణంకంటే ఎక్కువైన గోపాల్‌కు పంపేది. ఆమె జీవితంలో ఇంతకష్టం ఎప్పుడూ అనుభవించలేదు శరీరమంతా కృశించిపోయింది. జ్వరరోగాలనుండి ఆమెకు ఉపశమనం వస్తూవున్నది. ఇప్పుడు చేతిలో చిల్లిగవ్వకూడా మిగలలేదు. చంటిబిడ్డలుకూడా పాపం, కండ్లలో ప్రాణాలు పెట్టుకుని కూర్చున్నారు. రోజు రోజుకూ జ్వరం తీవ్రరూపం దాలుతూంది. ఆ ఊరిలో ఉండేడాక్టరు పాత పరిచయం వలన ప్రతిరోజూ వచ్చి మందు ఇచ్చి పోతూఉన్నాడు. జ్వరం ఏమీ తగ్గుకకు తిరగలేదు.

పిల్లలకు ఏమీతోచక చిక్కముఖం చేసుకుని అమ్మనుచూస్తూ వాళ్ళకు చేతయిన ఉపచారం చేస్తున్నారు. ఆమె ఆ ప్రయత్నాలు మాడలేక పోతున్నాడు.

బతుకు ఏదో తప్పడయినట్లుంది-!

"బండి ఆపు. ఇక్కడే వారిఇల్లు"...

"జాగ్రత్తగా లోపలికి పడిపించుకొని పదండి" అను మాటలు వినపడ్డాయి. ఇంతలో కొందరు గోపాలును చేతులతో పట్టుకొని పడిపించుకొని తీసుకు రావడం చూశింది తల్లి. ఆమెకు ఏమీ అర్థం కావడంలేదు. తలమీద కట్టు కట్టబడివుంది గోపాలుకు. ఆమె మరీ ఖంగారయింది. మనస్సులో ఉన్నదుఃఖాన్ని ఆపుకోలేకపోయింది. ఆమె పెద్దగా "గోపాల్" అని అరచింది. ప్రాణం కడబట్టింది. పిల్లలు అన్న య్యా, అన్నయ్యా అంటూ ఏడ్వటం మొదలుపెట్టారు. గోపాలు వచ్చి ఆమెవద్ద మంచంమీద కూర్చున్నాడు. అతి కష్టంమీద ఆమె కండ్లు తెరచింది. ఒక్కసారి బలబల, కండ్లవెంబడి నీళ్ళు కార్చింది. ఏదో చెప్పబోయింది. నోటివెంట మాట రాలేదు.

గోపాలుకు తల పగిలిపోతున్నట్లుగా ఉంది. హృదయంలో అపరిమితమైన బాధను అనుభవిస్తున్నాడు. తాను చేసిన ద్రోహం తనకు కండ్లకు కట్టినట్లుగా ఉంది. తల్లి మరణావస్థలో ఉంది. చెల్లెలూ, తమ్ముడూ చిక్కిపోయి, చెల్లెగా పాలిపోయారు. కళ్ళ, కళలూ లేక ఇట్టు పరకలంలాగా ఉన్నదీ ఇవన్నీ ఒక్కపర్యాయము కన్పించగానే అతని మనస్సులో ఒకవిధమైన జ్వాల బయలుదేరింది. తల్లి ఎన్నో కష్టాలుపడి పంపినధనాన్ని తాను ఎంతో నీచంగా, వినియోగించాడో, ఎంత పెద్ద ప్రవర్తనకు పాల్పడ్డాడో ఒక్కసారి జ్ఞప్తికివచ్చాయి. ఇవన్నీ అతని హృదయంమీద పిడుగుపాటులవలె పనిచేయసాగాయి. ఏ వాడైతే మనిషి యార్థరు కాలేదో ఆ వాడు గోపాలుకు అతని మిత్రులకు తేలగాడా జరిగింది. వాళ్ళు గోపాలును సకాలంలో డబ్బు తీసుకుని రావందుకు చాల చికాకుపెట్టారు. ఎలాగో కష్టపడి కొందరి క్లాసుమేట్సు సహాయంతో ఇల్లు చేరుకోగలిగాడు.

ఈ వృత్తాంతం అంతా అమ్మకు చెప్పాడు. చివరకు "అమ్మా నేను చేసిందంతా తప్పు - నన్ను క్షమించమ్మా. ఇకమీదట అటువంటి చెడుపని చేయనమ్మా" అని తల్లిని బ్రతిమిలాడటం మొదలెట్టాడు. "రాతకుడిచలె ప్రవర్తించి, నీయోగక్షేమములు ఆలోచించకుండా నీ మనస్సును ఎంతో కష్టపెట్టాను. వివేకహీనుడనై కన్నతల్లివైన నిన్నే మరచిపోయాను. పనికందులు అన్నం, నీళ్ళు తీసుకుంటూ అలమటిస్తున్నారు. ఈ కష్టాలన్నీ నాకలలోనే వచ్చాయికదా! కుటుంబానికి తీరనిబాధ, అపమానం కల్గించాను" అని పశ్చాత్తాప పడుతూ హృదయంలోనుండి వెగిలివస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక బిక్కి బిక్కి ఏడవడం మొదలెట్టాడు.

ఈ విధంగా ఇరుగుతుందని ఆమె కూడా ఎప్పుడూ అనుకోలేదు. పరీక్షలు త్వరలోనే అయిపోగానే గోపాలువచ్చి మంచిమందు ఇప్పిస్తాడు. ఇంటిభారం అంతా వహిస్తాడు. కుటుంబం చక్కగా చూచుకుంటాడు అని అనుకుంటూ ఉంటున్నది. కొడుకు ఈ విధంగా ఆత్మవంచన చేసుకొన్నందుకు మనస్సులో చాలా బాధపడింది. పైగా వాళ్ళు చేతులలో దెబ్బలుతిన్నవని మరింతదుఃఖాన్ని పొందింది. ఆమెలో ఎంతో సహనంఉంది. ఇంతి చెడుగా ప్రవర్తించినందుకు కొడుకు పైనా ఎక్కడ తీవ్రంగా [illegible] కనుకనించినవుటకి వలికం లేకపోయింది.

గుప్తదానమార్గ

పురాణగాథలు

గ్రంథకర్తలు. శ్రీ చెర్లపిల్ల వెంకటశాస్త్రిగారు, పుటలు 200 వెల రూ. 2-0-0 ప్రాప్తిస్థానము. చెర్లపిల్ల వెంకటశాస్త్రి అండ్ సన్సు, వెంకటేశ్వర పబ్లిషేర్సు, కడియం పోస్టు, తూ. గోదావరిజిల్లా.

॥ శ్రీ ॥ కళాప్రపూర్ణ చెర్లపిల్ల వెంకటశాస్త్రిగారు రచించిన ప్రతికథలు అను గ్రంథమును యిటీవల మేము సమీక్షించియుంటిమి. ఆ గ్రంథరచనానంతరము వృద్ధాప్యములో 'తీపన పార్థకమువలె', కవనమువల భవమును గ్రహించుటకై శాస్త్రిగారు శివలీలలను శివుపిళ్ళకు పరతంత్రతను వర్ణించు ఈ గ్రంథము వ్రాసియున్నారు. శ్రీశైల మహిమ, ముద్గలాలమ్మ గ్రహమహిమ, గాయత్రీమహిమ శివజ్ఞాన దాన మహిమ, పరశు రామ చరిత్ర అగస్త్య చరిత్ర, భద్రాయుశ్చరిత్ర, మలయవతి చరిత్ర శివరాత్రి జాగరణము అను తొమ్మిదికథలు ఇందు కలవు. 'ఇంతి మెత్తని అత్మగలుగు దేవతలు లేరెందు దేవదేవుడనగ నీయనక చెల్లు వందరాని వరము లిడికొంద! ఈ చిల్పవరగు పద్యాలు' అని ఒకచోట చెప్పుచున్నారు ఎట్టి నీచవృత్తి పనులంబించు వారైనను, పంపులన్నట్లని జారవిడువక భక్తితో ఆసక్తితో భజించిన ఎడల భగవంతుడు వారికి ముక్తియిచ్చునని భోగపు స్త్రీ అయిన మలయవతి చరిత్ర చాటుచున్నది. తూర్పదిశ్యాసమువల్ల బాలురకు సైతము ఈశ్వరుడు ప్రత్యక్షమై సర్వసుఖములు యిచ్చునని ముద్గలాలమ్మగారు మహిమచాటుచున్నది. గ్రంథకర్త గాథమైన శివభక్తిపరిపూరితులైనను శేషవుని అధికరించు శెక్కడను కాన రాదు. "శివశేషవులు ఒక్కటే మూర్తి కివల రమ్యులు" అని శాణాసుర చరిత్రయను "శివపూజా ఫలము" అని కథలో చెప్పుచున్నారు. వీరి కథారచనలు విధానము. అత్యంతహృద్యముగా నున్నది కథలన్నీ హృదయమును ఆకర్షించునట్టివిగా వున్నవి. ఇంక శైలి విషయంలో గ్రంథకర్త సులభముగను తెలుగు పదములుండి కఠినమైన సంస్కృతి పదములను బహుళంగా వాడివారు. కొన్నిచోట్ల సంస్కృత సంప్రదాయము ననుసరించు ప్రయోగములు కూడా కలవు కొన్ని కొన్నిచోట్ల తప్ప (ఉదాహరణ. పరశురామ చరిత్ర) శైలి సాధారణంగా మనము, తిరుపతి వెంకటేశ్వరుల రచనలలో చూచునంతగా ధారాళంగాను, సరళంగాను లేదు. ఇట్లు ఇంతమాత్రంచేత గ్రంథప్రాశస్త్యమునకు రొట్టిన్యూనతా కలగదు.

శాండిల్య భక్తిసూత్రములు

అనువాదకులు : శ్రీ నిర్వికల్పానందస్వామి, ప్రకాశకులు శ్రీ వ్యాసాశ్రమము, ఏర్పేడుపోస్టు, చిత్తూరుజిల్లా వెల రు 0-8-0.

సంస్కృతమును, తెలుగులో మధ్యతరగతివారికి అర్థమగునట్లు విస్తృతము కుమార